సిఐటియు కార్యాలయాలు

ప్రజా కేంద్రాలుగా వర్ధిల్లాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

సిఐటియు కార్యాలయాలు ప్రజా కేంద్రాలుగా వర్ధిల్లాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్ కార్మికులకు సూచించారు. గురువారం సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కర్నూలు మండలం గార్గేయపురం గ్రామంలో హమాలి యూనియన్ కార్మికులు ఏర్పాటు చేసిన సిఐటియు కార్యాలయాన్ని గౌస్‌దేశాయ్ ప్రారంభించారు. సీనియర్ నాయకులు మృత్యుంజయుడు జెండావిష్కరణ చేశారు. సిఐటియు మండల అధ్యక్షులు పిబి హుస్సేనయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌస్ దేశాయ్ మాట్లాడుతూ కార్మికులు ఏర్పాటు చేసుకున్న కార్యాలయం ప్రజా కేంద్రంగా వర్ధిల్లాలన్నారు. కార్మికుల పనిలో వచ్చే సమస్యల పరిష్కారంతోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. గ్రామ రైతులు ప్రజలతో సఖ్యతతో ఉండాలని వారితో కలగలిసి వారి సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఐక్యమత్యంతో పని చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా ప్రజా క్షేమమే లక్ష్యంగా పనిచేయాలని దాని ద్వారా ప్రజా కార్యాలయాలుగా గుర్తింపు పొందాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి.నారాయణ మాట్లాడుతూ కార్మికులు సొంత భవనం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. కార్మికులందరూ ఐక్యతతో నిబద్ధతతో నిజాయితీతో పనిచేసి గ్రామ పెద్దలు రైతుల దగ్గర మంచి గుర్తింపు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాఘవేంద్ర, సీనియర్ నాయకులు మృత్యుంజయుడు, హమాలి మేస్త్రి ఏసన్న, సీనియర్ నాయకులు లవన్న, నాగేశ్వరరావు, స్వాములు, పుల్లయ్య, జమ్మన్న, యేసేపు, జక్కయ్య, ఫిలిం మైమాకర్ పుల్లయ్య, జయకర్, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.


సిఐటియు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న గౌస్‌దేశాయ్


జెండాను ఎగుర వేస్తున్న నాయకులు

ఐక్య పోరాటాలతో కష్టజీవుల రాజ్యం

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ.గఫూర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఐక్య పోరాటాలద్వారా కష్టజీవుల రాజ్యం సాధ్యమవుతుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ.గఫూర్ అన్నారు. సిఐటియు 54వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం కార్మికకర్షభవన్ కార్యాలయ ఆవరణలో ఎంఏ.గ ఫూర్ జండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు అధ్యక్షతన జరిగిన సభలో ఎంఏ.గఫూర్ మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోకార్మికులను భాగస్వాములను చేయాలని తలంపుతో ఆనాడు కార్మిక సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. దీంతోపాటు కష్టజీవుల రాజ్యాన్ని స్థాపించాలనేది అంతిమ ఆశయమన్నారు. స్వాతంత్ర్య ఆనంతరం పాలకులు కార్మికుల పక్షాన కాకుండా పెట్టుబడుదారులకు అనుకూలమైన విధానాలు అవలంబిస్తున్నారన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తూ కార్మిక వర్గాన్ని సంఘటిత పరుస్తూ కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపిన మన లక్ష్యంగా ఉండాలన్నారు. అందుకోసం నిరంతరం కార్మిక వర్గాన్ని, ప్రజానీకాన్ని చైతన్య పరుస్తూ ఉండాలన్నారు. ప్రస్తుతం ఉన్న మోడీ లాంటి పాలకులు కార్మికులను కట్టు బానిసలుగా మార్చాలని, కార్పొరేట్ శక్తులు యథేచ్ఛగా దోచుకోవడానికి అవకాశాలు కల్పించాలని చూస్తున్నారనన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటం చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను, 64 చట్టాలను మార్చి నాలుగు షెడ్యూల్స్‌గా మార్చు చేశారన్నారు. కష్టజీవుల పోరాటాలను నిరంకుశంగా నయానో భయానోఅణచివేస్తున్నారన్నారు. మరో పక్క విపరీతంగా ప్రజలపై భారాలను మోపుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల న్నింటినీ కార్పొరేట్ శక్తులకుదోచిపెడుతున్నారన్నారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాల అమలు ద్వారా ప్రజల వ్యతిరేకతను నివారించడానికి, ప్రజలలో విభజన కోసం కుల, మత, ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతూ మత ఘర్ష ణలు రెచ్చగొడుతున్నారన్నారు. అందుకే కార్మిక వర్గాన్ని సంఘటితపరిచి కష్టజీవుల రాజ్య స్థాపన తప్ప వేరే మార్గం లేదన్నారను. కార్మిక వర్గం కష్టజీవుల రాజ్యస్థాపనలో భాగస్వాములు అవుతామని సిఐటియు ఆవిర్భావం సందర్భంగా ప్రతిన పూనాల్సిన అవసరం ఉందన్నారు. సిఐటియు అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.నిర్మల మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ , రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి కార్మిక వ్యతిరేక విధానాలకు అనుసరిస్తున్నారని తెలిపారు. మరోపక్క ప్రజలపై విపరీతంగా భారాలు మోపుతూ, కార్మిక వర్గం తమ సమస్యలపై ఆందోళన చేస్తుంటే నిరంకుశంగా అణిచివేయాలని ముందస్తు అరెస్టులు, కేసులు బనాయిస్తున్నాన్నారు. స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు నెలలు తరబడి ఆందోళన చేసినా వారి సమస్యల పరిష్కారం చేయాలనే ఆలోచన కాకుండా ఏదో ఒక రకంగా ఆ పోరాటాలను అణచాలని ప్రయత్నాలు చేశారన్నారు. అలాంటి పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలంటే కార్మిక వర్గాన్ని సంఘటిత పరచాలన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ఇ. రాజు, లోకేష్, నాగ సుంకన్న, డప్పుసుబ్బరాయుడు, మద్దిలేటి, రామకృష్ణలు సిఐటియు జెండా విశిష్టత గురించి, కార్మికుల కష్టాలను తెలియజేసే గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రభాకర్, నగర కార్యదర్శి సాయిబాబు, ఉపాధ్య క్షులు టి.రాముడు, సుధాకరప్ప, యేసు, వెంకటేశ్వర్లు, మనోహర్, విజయుడు, జయన్న, బాషా,మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ.గఫూర్


జెండాను ఎగుర వేస్తున్న నాయకులు

మూడున్నర గంటలకు ఇవిఎంల ఓట్ల లెక్కింపు

- సాయంత్రం ఐదు నుండి పాణ్యం ఓట్ల లెక్కింపు - జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీలో జూన్ 4న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ డాక్టర్ జి.సృజన వెల్లడించారు. మధ్యాహ్నం మూడున్నర గంటలకు కర్నూలు పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఇవిఎం ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందన్నారు. అప్పటినుంచే ఫలితాలు ప్రకటిస్తామన్నారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత పాణ్యం నియోజకవర్గం ఇవిఎం ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కౌంటింగ్ ఏర్పాట్లపై మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడారు. జిల్లాకు సంబంధించిన 8 అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ హాళ్లు రాయలసీమ యూనివర్సిటీలోని ఇంజనీరింగ్, లైబ్రరీ, లైఫ్‌సైన్స్ బ్లాక్ లలో ఏర్పాటు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంజనీరింగ్ బ్లాక్‌లో ఎమ్మిగనూరు, పాణ్యం, కోడుమూరు, ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ హాళ్లు, లైఫ్ సైన్స్ బ్లాక్ లో కర్నూలు, ఆదోని అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించిన కౌంటింగ్ హాళ్లు, లైబ్రరీ బ్లాక్‌లో మంత్రాలయం, పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించిన కౌంటింగ్ హాళ్లు ఉంటాయన్నారు. కర్నూలు పార్లమెంట్‌కు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు లైఫ్ సైన్స్ బ్లాక్ లో జరుగుతుందన్నారు. పాణ్యం, కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎక్కువ సంఖ్యలో పోస్టల్ బ్యాలెట్ లు ఉన్నందున ఎన్నికల కమిషన్ అనుమతితో ప్రత్యేక గదులలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. రాయలసీమ యూనివర్సిటీలో అసెంబ్లీ, పార్లమెంట్, పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి మొత్తం 3 బ్లాక్‌లలో 19 హాళ్లలో కౌంటింగ్ జరుగుతుందని, అందుకు సంబంధించిన అదనపు టేబుల్స్, అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల కొరకు గత వారంలోనే ఎన్నికల కమిషన్ నుండి అనుమతులను తీసుకున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఎన్ని టేబుల్స్ మీద జరిగితే, సంబంధిత టేబుల్స్‌కు అంతమంది ఎఆర్‌ఒలు ఉంటారన్నారు. రాయలసీమ యూనివర్సిటీలో మొత్తం 35 టేబుల్స్ మీద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు జరుగుతుందని, అందువల్ల 35 మంది ఎఆర్‌ఒలును కూడా సిద్ధం చేసుకున్నామన్నారు. కర్నూలు పార్లమెంటులో ఉండే అసెంబ్లీ నియోజకవర్గాలు, అసెంబ్లీ సెగ్మెంటులకు సంబంధించి 17 నుండి 21 రౌండ్లలో కౌంటింగ్ జరుగుతుందని, అందులో మంత్రాలయం 17 రౌండ్లలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో 21 రౌండ్లలో , పాణ్యం నియోజకవర్గంలో 26 రౌండ్లలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ప్రతి రౌండ్‌కు కనీసం 20 నుండి 30 నిమిషాలు వరకు సమయం తీసుకుంటుందన్నారు. ఆ విధంగా సమయానుసారం పాటిస్తే మధ్యాహ్నం 3.30 గంటల సమయానికి కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఉండే ఇవిఎమ్ కౌంటింగ్ ప్రక్రియ పూర్తవుతుందని, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గంలో రౌండ్‌లు ఎక్కువగా ఉన్నందున సాయంత్రం 5.30 గంటలకు కావచ్చునన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఒక టేబుల్ కి 500 పోస్టల్ బ్యాలెట్‌లు లెక్కింప బడుతుందని, కర్నూలు పార్లమెంట్‌కు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు గదిలో 14 టేబుల్స్ ఉన్నాయని టేబుల్‌కు 500 పోస్టల్ బ్యాలెట్ లెక్కింప చేస్తే ప్రతి రౌండ్‌కు 7 వేల పోస్టల్ బ్యాలెట్ లను లెక్కిస్తామన్నారు. ప్రతి రౌండ్ కనీసం 3 గంటల సమయం పడుతుందని, 17,200 పోస్టల్ బ్యాలెట్లను లెక్క చేయుటకు 3 రౌండ్లలో 9 గంటల సమయం పడుతుందన్నారు. ఆ విధంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కించుటకు గాను సాయంత్రం 5 గంటలవుతుందనే అంచనా వేసుకోవడం జరిగిందని, ఆ విధంగా చేయుటకు గాను శిక్షణ తరగతులను కూడా నిర్వహించామని కలెక్టర్ పేర్కొన్నారు.

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కచ్చితంగా యాదృచ్ఛికంగా(ర్యాండమ్) ఎంపిక చేయబడిన 5 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వివి ప్యాట్ స్లిప్‌లను కౌంట్ చేయాల్సి ఉంటుందని, అదే విధంగా స్ట్రాంగ్ రూమ్ నుండి కంట్రోల్ యూనిట్‌కు తీసుకొచ్చి రిజల్ట్ బటన్ ప్రెస్ చేసిన తర్వాత ఏదైనా కారణం చేత డిస్‌ప్లే పని చేయనప్పుడు, లేదా మాక్ పోల్ క్లియర్ చేయనప్పుడు లేదా స్ట్రాంగ్ రూమ్ నుండి ప్రిసైడింగ్ ఆఫీసర్ చేత రాయబడిన 17సి లో ఉన్న మొత్తం ఓట్ల సంఖ్యకు మెషీన్ లో ఉన్న మొత్తం ఓట్ల సంఖ్యకు వ్యత్యాసం ఉన్నటువంటి మూడు సందర్భాలలో మెషీన్‌లను పక్కకి పెట్టాల్సి వస్తుందన్నారు. అటువంటి తరుణంలో ఏ పోలింగ్ కేంద్రంలో సమస్య ఉంటే సంబంధిత పోలింగ్ కేంద్రం వివి ప్యాట్ స్లిప్‌లను లెక్కించాల్సి వస్తుందని, అటువంటి సందర్భాలలో ఎన్నికల కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం వివి ప్యాట్ స్లిప్ కౌంట్ ఫైనల్‌గా తీసుకోవాల్సి వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాయలసీమ యూనివర్సిటీలోని ఇండోర్ స్టేడియంలో మీడియా సెంటర్ ఏర్పాటు చేశామని, కౌంటింగ్ హాల్ లో కౌంటింగ్ సిబ్బంది తో పాటు అభ్యర్థి లేదా చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ ఉండచ్చునని, మిగిలిన ఏజెంట్ లు బ్యారికేడింగ్ కు అటువైపు కూర్చోవచ్చునన్నారు. లెక్కింపు ప్రక్రియకు అంతరాయం కలిగించకుండా ఉండాలని, ఎవరైనా భంగం కలిగించినా, అంతరాయం చేసినా నిర్మోహమాటంగా బయటికి వెళ్ళమని చెబుతామని కలెక్టర్ పేర్కొన్నారు.. సమావేశంలో అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ చల్లా కళ్యాణి, సమాచార పౌర సంబంధాల అధికారి జయమ్మ, బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి సృజన


యుజి మెన్స్ మెడికల్ హాస్టల్‌వద్ద రీడింగు రూంను ప్రారంభిస్తున్న కలెక్టర్ సృజన

రీడింగ్ హాల్‌ను ప్రారంభించిన కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

యుజి మెన్స్ మెడికల్ హాస్టల్ ఆవరణంలో నూతనంగా నిర్మించిన రీడింగ్ హాల్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ప్రారంభించారు. గురువారం కర్నూలు మెడికల్ కాలేజీలో యుజి మెన్స్ మెడికల్ హాస్టల్ నూతన రీడింగ్ హాల్‌ను ప్రారంభించిన అనంతరం జిజిహెచ్ కెఎన్ఎల్ వెబ్‌సైట్‌ను (www.gghknl.in) ను కలెక్టర్ లాంఛ్ చేశారు. ఆమె మాట్లాడుతూ నగరంలోని యుజి మెన్స్ మెడికల్ హాస్టల్‌లో దాదాపు 500 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ఈ విద్యార్థుల కొరకు రూ.35 లక్షల వ్యయంతో 120 మంది విద్యార్థులు ఒకేసారి హాల్లో కూర్చుని చదువుకునే వసతి కలిగిన ఎసి రీడింగ్ హాల్ ను ప్రారంభించామన్నారు. విద్యార్థులు ఈ హాలును సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాస్టల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సోలార్ పవర్ ఏర్పాటు, వెహికల్ షెడ్, తదితల సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. ప్రజలకు అత్యవసరమైన సమాచారం కొరకు అవసరమైన పూర్తి సమాచారాన్ని ప్రజలకు అందించాలనదే కొత్తగా ప్రారంభించిన వెబ్‌సైట్ లక్ష్యమని అన్నారు. ఈ వెబ్సైట్ ద్వారా సర్వజన వైద్యశాలలో ఎన్ని డిపార్టుమెంట్లు ఉన్నాయి, ఏఏ డిపార్ట్మెంట్లో ప్రజలు ఎలాంటి వైద్య సేవలు పొందవచ్చును, వైద్యశాల ఆవరణంలోని అన్ని వివరాలను పూర్తి క్షుణ్ణంగా తెలుసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి, డిప్యూటీ సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ పద్మ విజయ శ్రీ, డాక్టర్ రాధా రాణి, డాక్టర్ హేమనలిని, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ మంజుల బాయ్, డాక్టర్ సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం దుకాణంపై దాడి ,కేసునమోదు

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోని కంభదహల్ లో అక్రమ మద్యం దుకాణం పై ఎస్ఐ తిమ్మారెడ్డి సిబ్బంది గురువారం దాడి చేశారు. అక్కడే కృష్ణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోని 37 ఒరిజినల్ ఛాయస్ మద్యంను స్వాధీనం చేసుకున్నారు. పోలకల్‌లో 12మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి రూ.4800 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.


అక్రమమద్యం, వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

పోరాడి హక్కులు సాధించుకుందాం : సిఐటియు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పోరాడి హక్కులు సాధించు కోవడమే కార్మిక వర్గానికి ప్రస్తుతం ఉన్న కర్తవ్యమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయి అన్నారు. సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం స్థానిక సుర్జిత్ భవన్‌లో సిఐటియు నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన సిఐటియు సీనియర్ నాయకులు కెవి సుబ్బయ్య జెండా ఆవిష్కరణ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్, నగర ప్రధాన కార్యదర్శి మారెళ్ళ విజయ్, నగర ఉపాధ్యక్షులు రాజగోపాల్, రాజశేఖర్ అందరికీ సిఐటియు ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఐక్యత పోరాటం నినాదంతో పనిచేసే సిఐటియు 1970లో ఆవిర్భవించి అనేక సమస్యలు ఎదుర్కొని 54 సంవత్సరాల లో కార్మికుల పక్షాన నిలబడిందన్నారు. కొన్ని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుపరం కాకుండా ఉన్నాయని, ప్రభుత్వాలు కార్మికులను మోసం చేస్తూ వారి హక్కులను హరిస్తున్న వారిపై పోరాటాలు చేసి కార్మికులకు అనేక హక్కులను నిలబెట్టిందని గుర్తు చేశారు. సిఐటియు నాయకులు నాగస్వాములు, కాజాపాషా,రామకృష్ణ, మహిమూద్, రవి, కిరణ్ సోలమన్‌రాజు, ఆర్.కృష్ణ, కుమార్,రాంబాబు, మాబాష, ఎస్ఎండి గౌస్, విశ్వనాథం, షేక్షా, అయ్యన్న, సుంకన్న, మద్దిలేటి, చిన్నచెనుడు, హమాలి,ఆటో,బిల్డింగ్ వర్కర్స్ కార్మికులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గౌస్ దేశాయ్, వేదికపై ఎం.రాజశేఖర్, విజయ్ తదితరులు

గూడూరు : సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవ సభ లో కార్మికులకు పిలుపు నిచ్చిన సిఐటియు డివిజన్ కార్యదర్శి జె. మోహన్, సిఐటియు గూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గూడూరులో సిఐటియు మండల అధ్యక్షులు గుంటప్ప అధ్యక్షతన సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్,గ్రామ పెద్ద తులసి కృష్ణ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. జె.మోహన్,మండల అధ్యక్షులు గుంతప్పలు కార్మికులందరికీ సిఐటియు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి వారు మాట్లాడారు. సిఐటియు ఏర్పడినప్పటినుంచి సాధించిన విజయాలను, పోరాటాలను వివరించారు.


గూడూరు : గూడూరులో సిఐటియు జెండా ఎగురవేస్తున్న మోహన్

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పడ్డదే సిఐటియు

పత్తికొండ: నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పడిన ట్రేడ్ యూనియన్ సిఐటియు అని సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ అన్నారు.గురువారం సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని కార్యాలయం ముందు సిఐటియు జెండాను మండల కార్యదర్శి గోపాల్ ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, దస్తగిరి రంగారెడ్డి మాట్లాడారు. సిఐటియు ఏర్పడినప్పటినుంచి సాధించిన విజయాలు, చేపట్టిన పోరాటాలను వివరించారు.

పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి హానికరం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి హానికరమని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ చిట్టి నరసమ్మ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కర్నూలు మెడికల్ కళాశాల 'కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్' ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కర్నూలు మెడికల్ కాలేజీ గేట్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించారు. కమ్యూనిటీ మెడిషన్‌లో పోస్టింగ్‌లో ఉన్న ఇంటర్న్‌షిప్ విద్యార్థులు కాలేజ్ గేట్ వద్ద వినూత్నంగా డమ్మి సిగరెట్లు తయారు చేసి పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలు స్లొగన్స్ చెబుతూ వాటిని కాల్చి వేశారు. అనంతరం 'ఫ్లాష్ మాబ్' ఇంటర్న్ విద్యార్థులచే 'ప్రపంచ ఆరోగ్య సంస్థ'2024 సంకు గాను 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం' ఉద్దేశం అయిన 'పిల్లలను పొగాకు పరిశ్రమల జోక్యం నుండి కాపాడడం' అన్న సందేశాన్ని నాటిక రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిషన్ డిపార్టుమెంట్ ఇంచార్జి హెచ్‌ఒడి, ప్రొఫెసర్ డాక్టర్ సింధియా శుభప్రద మాట్లాడుతూ వైద్య విద్యార్థులు రాబోయే కాలంలో సమాజానికి ఆరోగ్యాన్ని అందించే వారని , వారు పొగాకు ఉత్పత్తులు విషయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎటువంటి చెడు అలవాట్లకు లోను కాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లెక్చరర్స్, పర్ల ఆర్ హెచ్ సి సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



సిగరెట్‌ను తగులబెట్టి నిరసన తెలుపుతున్న మెడికల్ కళాశాల విద్యార్థులు, వైద్యులు


విత్తన దుకాణంలో తనిఖీ చేస్తున్న అగ్రికల్చర్ జెడి.పిఎల్ వరలక్ష్మీ

కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

జిల్లాలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని కల్తీ విత్తనాలు ఎక్కడ బయటపడినా కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి పిఎల్ వరలక్ష్మీ హెచ్చరించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు రెగ్యులర్ కర్నూలు సాలురెడ్డి , మండల వ్యవసాయ అధికారి కల్లూరు శ్రీనివాస్ రెడ్డి , సాంకేతిక వ్యవసాయ అధికారి దస్తగిరి రెడ్డితో కలిసి జిల్లా వ్యవసాయ అధికారి కల్లూరు విత్తన దుకాణాలను గురువారం తనిఖీ చేశారు. మహాలక్ష్మి సీడ్స్, రాయలసీమ సీడ్స్, ఇండియన్ సీడ్స్ దుకాణాలలో రికార్డులను తనిఖీ చేశారు. హెచ్‌టి స్ట్రిప్స్ టెస్ట్ ను ధనలక్ష్మి క్రాప్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్, వేద సీడ్స్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అమర్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ , తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు చెందిన పత్తి విత్తనాలలో తనిఖీ నిర్వహించారు. ఈ స్ట్రిప్ టెస్ట్‌లో పైన తెలిపిన కంపెనీలకు సంబంధించిన పత్తి విత్తనాలలో హెచ్‌టి లేదని నిర్ధారించారు. తనిఖీలో భాగంగా స్టాక్ , రికార్డులను వెరిఫై చేశారు. వివిధ కంపెనీలకు చెందిన కూరగాయలు రకాల విత్తనాలకు సంబంధించిన సరైన పత్రాలు చూపనందున మహాలక్ష్మి సీడ్స్‌లో రూ.2,12,065 విలువైన (బంతి, క్లస్టర్ బీన్స్, కాకర, బీర) 15.35 కిలోల విత్తనాలను తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వులు ఇచ్చారు. రైతు సోదరులు అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.

అల్లర్లు సృష్టిస్తే చర్యలు : సిఐ శంకరయ్య

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలో ఓట్ల లెక్కింపు నిర్వహించే రోజు ఎవరైనా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా, అల్లర్లు సష్టించినా చర్యలు తప్పవని 4వ పట్టణ సిఐ పి.శంకరయ్య అన్నారు. గురువారం తన సిబ్బందితో స్టేషన్ పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన ట్రబుల్ మాంగర్స్‌ను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపునకు ఎలాంటి ఆటంకం కలిగించరాదన్నారు. ఎక్కడ అల్లర్లకు పాల్పడవద్దన్నారు. ఏ పార్టీ గెలిచినా ఊరేగింపులు , టపాసులు పేల్చడం చేయరాదన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు యు.సునీల్ కుమార్, కె.మోహన్ కిషోర్ పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఎఒ సురేష్ బాబు

ఆర్‌బికెలో ఎరువులు కొనాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎఒ సురేష్‌బాబు

- పలు శాఖల గైర్హాజరుపై సభ్యుల ఆగ్రహం

ప్రజాశక్తి- దేవనకొండ

ప్రత్తి రైతూ రైతు భరోసా కేంద్రంలో ఎరువులు కొనుగోలు చేయాలని ఎఒ సురేష్ బాబు తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మే నెలలో ముందస్తు వర్షాలు కురిశాయని, వర్షాలు కురవడంతో ఈఏడాది వేరుశనగ పంట అధికంగా రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. మండలానికి 75 శాతం వేరుశనగ విత్తనాలు రైతులకు పంపిణీ చేశామన్నారు. గతేడాది వర్షాభావ పరిస్థితులతో ఖరీఫ్ సీజన్ కింద 74 వేల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారని తెలిపారు. తీవ్ర వర్షాభావంతో కరువు నెలకొన్న పరిస్థితులు ఉండడంతో ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించిందని చెప్పారు. మండలంలో 22,500 మంది రైతులకు రూ.37 కోట్లను పంట నష్టపరిహారం కింద ప్రభుత్వం పరిహారం రైతుల ఖాతాలకు జమచేసిందని తెలిపారు. అనంతరం ఎంపిటిసి తపాల శ్రీనివాసులు మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నోచుకోనప్పుడు ప్రతి మూడు నెలలకోసారి మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో జరిగే సర్వసభ్య సమావేశం ఎందుకని ప్రశ్నించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మురళీ విజయ్ మాట్లాడుతూ... జలజీవన్ మిషన్ కింద 20 గ్రామాల్లో ఇంటింటికి కుళాయిల పథకం ద్వారా తాగునీరందిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖపరమైన అభివృద్ధి పనులు, పనితీరును వివరించారు. ఎంపిడిఒ ఇద్రూస్ బాష, హౌసింగ్ డిఇ రాజ నారాయణ, ఎంఇఒ తిమ్మారెడ్డి, ఇఒఆర్‌డి సూర్యనారాయణ, సిహెచ్‌ఒ భాగ్యలక్ష్మి, ఎపిఒ కృష్ణమూర్తి, ఎపిఎం రమేష్, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్‌ఎఫ్‌ఐ, పిడిఎస్‌ఒ, ఆర్‌ఎవిఎఫ్, ఆర్‌యుఎస్‌ఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని నారాయణ పాఠశాలలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్, పిడిఎస్‌ఒ జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్రబాబు, ఆర్‌ఎవిఎఫ్ జిల్లా కార్యదర్శి ఖాజా, ఆర్‌యుఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘు మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అడ్మిషన్ చేసిన వారికి అక్రమంగా పుస్తకాలు, యూనిఫారం అమ్ముతున్నారని తెలిపారు. పేదల దగ్గర రూ.వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ, పాఠశాలలో ఎటువంటి ఫీజుల నోటీస్ బోర్డు ఏర్పాటు చేయడం లేదని చెప్పారు. పేదల దగ్గర రూ.వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ, పేద విద్యార్థులను మోసం చేస్తున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు వదిలి ఆ పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. నాయకులు కృష్ణ, వీర ప్రతాప్, రాము పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కార్మిక, ఉద్యోగుల హక్కుల కోసం ఉద్యమం

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు - ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

కార్మిక, ఉద్యోగుల హక్కుల కోసం ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు కోరారు. గురువారం ఆదోనిలోని సిపిఎం కార్యాలయం వద్ద సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న చేతుల మీదుగా సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడారు. ప్రభుత్వరంగ పరిరక్షణ, ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లు, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలు చేస్తున్నామన్నారు. రాబోయే కాలంలో కార్మికుల హక్కుల కోసం, సంఘటిత ఉద్యమాల కోసం సిఐటియు పనిచేస్తుందని తెలిపారు. సిఐటియు మండల అధ్యక్షులు తిప్పన్న, సహాయ కార్యదర్శి లక్ష్మన్న, సిడబ్ల్యుసి హమాలీ యూనియన్ నాయకులు మారెన్న, ఉరుకుందప్ప, ఆటో యూనియన్ నాయకులు శంకర్, చంద్ర, గోవిందు, సిఐటియు నాయకులు కృష్ణమూర్తి, నాగేంద్ర పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులో** సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రాముడు, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు గోవర్ధనమ్మ, రాజు, ఆమోస్, రామలింగప్ప, రామాంజి, ప్రవీణ్, అరుణ, ఇస్మాయిల్, నాగరాజు, ఉస్మాన్, వలీ, రాజు, రంగస్వామి, ఆది, జయన్న, పార్వతి, ఆనంద్, రాజు, వీరన్న గౌడ్ పాల్గొన్నారు. **హోళగుందలో** సిఐటియు జెండాను సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు ఆవిష్కరించారు. సిఐటియు గౌరవాధ్యక్షులు వెంకటేష్, నాయకులు ఉలిగయ్య, కళింగ దస్తగిరి, వెంకటేష్, నాగప్ప పాల్గొన్నారు. **కోసిగిలో** సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి రాముడు, రైతుసంఘం మండల కార్యదర్శి వీరేష్, కెవిపిఎస్ మండల కార్యదర్శి హనుమంతు, వ్యకాస నాయకులు మహానంది, నాగరాజు, శీను, ఆటో యూనియన్ నాయకులు లక్ష్మన్న, వీరారెడ్డి, వీరేష్, ఆనంద్ పాల్గొన్నారు. **దేవనకొండలో** సిఐటియు కార్యాలయం దగ్గర, తెర్నేకల్లులోని హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి అశోక్, సిఐటియు దేవనకొండ, తెర్నేకల్లు నాయకులు నాగరాజు, రవీంద్రబాబు, ఏలియా, సుధాకర్, రంగన్న, బండ్లయ్య, మహేష్, రాముడు, ప్రజా సంఘాల నాయకులు మహబూబ్ బాషా, గాజుల శ్రీనివాసులు, లక్ష్మీరెడ్డి, కెపి.రాముడు పాల్గొన్నారు.



ఆదోనిలో మాట్లాడుతున్న అంజిబాబు



హోళగుందలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



కోసిగిలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



ఎమ్మిగనూరులో సిఐటియు జెండాను ఆవిష్కరిస్తున్న రామాంజనేయులు



తెర్నేకల్లులో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



నిర్లక్ష్యం కొందరిదైతే వేటు నాకా..?

- సస్పెన్షన్‌పై ఆర్‌ఒ మురళీ ఆవేదన

ఫోటో : మాట్లాడుతున్న ఆర్‌ఒ మురళీ

ప్రజాశక్తి - మంత్రాలయం

విధుల పట్ల నిర్లక్ష్యం చేసిన వారు కొందరైతే వేటు తనపై పడిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల పోలింగ్ అనంతరం జిల్లా కలెక్టర్‌కు రికార్డులను అందజేయడంలో సహాయక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తనపై తీసుకున్నారని తెలిపారు. 4 మండలాల తహశీల్దార్లు విధుల నిర్వహణలో సహకరించలేదని చెప్పారు. అయినా మానవత్వంతో సర్దుకుపోయామని తెలిపారు. సహకరించని అధికారులపై అప్పుడే నోటీసులు అందించి ఉంటే తనకు ఈ సస్పెన్షన్ వేటు పడి ఉండేది కాదని పేర్కొన్నారు. రాత్రనక, పగలనక విధులు నిర్వహించి నియోజకవర్గంలో అందరి అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిపించి జిల్లాలోనే అత్యధికంగా ఓటింగ్ శాతం పోల్ అయ్యే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు.

1న హనుమాన్ జయంతి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

జూన్ 1న హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో వెలిసిన శ్రీఅభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు శ్రీఅభయ ఆంజనేయ స్వామి దేవాలయ పూజారులు శ్రీనివాసులు స్వామి, తిమ్మయ్య స్వామి తెలిపారు. గురువారం వారు మాట్లాడారు. హనుమాన్ జయంతి సందర్భంగా గణపతి పూజ, శివ, సీతారామ, లక్ష్మణుల పూజ, నవగ్రహ పూజ, పంచామృత అభిషేకం, నైవేద్య పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే సామూహిక వివాహాలు, అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. సాయంత్రం స్వామివారి రథోత్సవం ఉంటుందని, భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.





కళాకారునికి రూ.25 వేలు అందజేస్తున్న నాయకులు

గతంలో సాంస్కృతిక, సంప్రదాయాలకు పెద్ద పీట

- వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి


ప్రజాశక్తి - చిప్పగిరి

గతంలో గ్రామీణ ప్రాంతాల్లో సాంస్కృతిక, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ జాతరలు, దేవరలు, పెద్ద పండగల సమయంలో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టేవారని వైసిపి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి తెలిపారు. రాను రాను తగ్గిపోతున్నాయని, అలా జరగకుండా కళాకారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు. గురువారం తిమ్మాపురం గ్రామంలో గ్రామ దేవతల వార్షికోత్సవ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విరుపాక్షి వారి బృందం హాజరయ్యారు. పూజా కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక, సంప్రదాయాలు మర్చిపోకూడదని గ్రామ పెద్దలంతా కళాకారుని ఆహ్వానించి చెక్కభజన నిర్వహించారు. చెక్క భజన నిర్వహించే కళాకారునికి విరుపాక్షి విరాళంగా అందజేసిన రూ.25 వేలను వారి బృందం చేతుల మీదుగా అందించారు. గ్రామ పెద్దలు హేమంత్, వైసిపి సీనియర్ నాయకులు నాగేంద్ర, మాజీ కన్వీనర్ ఓబులేసు, నాగప్ప, కొండ శేఖర్, మాజీ కో కన్వీనర్ లోకనాథ్ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మమ్మవ్వ జాతర

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

శ్రీమహాయోగి తిక్క లక్ష్మమ్మ అవ్వ 92వ వెండి రథోత్సవం వేలాది మంది భక్తుల మధ్య గురువారం వైభవంగా సాగింది. ఉదయం నుంచి శ్రీలక్ష్మమ్మవ్వకు కాయ కర్పూరం, కుంకుమార్చన, పూలు, నైవేద్యం అమ్మవారికి సమర్పించారు. పట్టణంలో సేవా దాతలు అల్పాహారం, జ్యూస్, మజ్జిగ, తాగునీరు, అన్నదానం, వగ్గాని బజ్జీ, పెరుగు అన్నం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఆయన భార్య శైలజమ్మ, డీఎస్పీ శివ నారాయణ స్వామి దంపతులు, టిడిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు గుడిసె ఆది కృష్ణమ్మ, పలువు రాజకీయ నేతలు, వివిధ శాఖల అధికారులు కుటుంబాల సమేతంగా లక్ష్మమ్మవ్వను దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పురవీధుల్లో ఊరేగించారు. రథోత్సవం ముందు భాగాన సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. శ్రీమహాయోగి లక్ష్మమ్మను దర్శించుకునేందుకు ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వంశ పారంపర్య ఆలయ ధర్మకర్త రాచోటి రామయ్య ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. డీఎస్పీ శివ నారాయణ స్వామి సమక్షంలో ముందస్తు జాగ్రత్తలతో పటిష్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీమహాయోగి లక్ష్మమ్మవ్వ



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



ఆలయ ప్రాంగణంలో ఉన్న లతా మాధురి

శ్రీమఠంలో ఇంటెలిజెన్స్ ఎస్పీ లతా మాధురి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని విజయవాడ ఇంటెలిజెన్స్ ఎస్పీ లతా మాధురి గురువారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆమె గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపినాథ్ ఆమె వెంట ఉండి పోలీసు సిబ్బందితో తగిన భద్రత కల్పించారు.

2న రాష్ట్రస్థాయి పాలపండ్ల బండ లాగుడు పోటీలు

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని కోటకొండ గ్రామంలో భక్త యోగాంజనేయ స్వామి ఉత్సవాల సందర్భంగా జూన్ 2న రాష్ట్రస్థాయి వృషభాల పాల పండ్ల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు యోగేశ్వరరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ హనుమంత రెడ్డి తెలిపారు. గురువారం వారు మాట్లాడారు. పోటీల్లో పాల్గొనే వృషభాల యజమానులు ప్రవేశ రుసుం రూ.600 చెల్లించాలని పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వృషభాల యజమానులకు ఒకటి, రెండు, మూడు, నాలుగో బహుమతుల కింద రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు.

శ్రీమఠంలో భక్తుల కోలాహలం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామి దర్శనార్థం వచ్చిన భక్తులతో శ్రీమఠంలో కోలాహలం నెలకొంది. గురువారం స్వామి వారి దర్శనార్థమై దేశ నలుమూలల నుంచి వచ్చిన భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించారు. మంగళ హారతులు ఇచ్చిన అనంతరం బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీమఠం ప్రాకారంలో పల్లకోత్సవం నిర్వహించారు.

పల్లకోత్సవం నిర్వహిస్తున్న పండితులు





ఆలయ ప్రాంగణంలో ఉన్న భక్తులు

నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందించాలి

- సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి నరసారావు

ప్రజాశక్తి- దేవనకొండ

గత ఖరీఫ్ సీజన్‌లో పంట దెబ్బతిన్న ప్రతి రైతుకూ పూర్తిస్థాయిలో పంట నష్టపరిహారం నిధులు అందేలా చర్యలు చేపట్టాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం.నరసారావు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి.రాజ శేఖర్, రైతుసంఘం మండల కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి, వ్యవసాయ శాఖ అధికారికి రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గతేడాది ఖరీఫ్ సీజన్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించి ప్రస్తుతం పంట నష్ట పరిహారం నిధులు సంబంధిత రైతుల ఖాతాలో జమ చేసిందని చెప్పారు. చాలామంది రైతులకు సంబంధించి తప్పుల కారణంగా, కొన్ని కారణాల రీత్యా పంట నష్ట పరిహారం చేరలేదన్నారు. మండల సర్వసభ్య సమావేశంలో రైతు సమస్యలపై చర్చించి పంట నష్టపరిహారం అందని రైతుల వివరాలు సేకరించి, తప్పుల సవరణ చేసి ప్రభుత్వానికి నివేదించి త్వరగా నష్టపరిహారం జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల నాయకులు వీరాంజనేయులు, శ్రీనివాసులు, కోదండ, నరసన్న, రామాంజనేయులు పాల్గొన్నారు.

తెర్నేకల్లులో 'గ్రోమార్' దుకాణం ప్రారంభం

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని తెర్నేకల్లు గ్రామంలో కోరమాండల్ వారి సౌజన్యంతో మన గ్రోమోర్ ఎరువుల 101వ దుకాణాన్ని గురువారం సర్పంచి అరుణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెర్నేకల్లు గ్రామానికి కోరమాండల్ దుకాణం రావడం ఎంతో సంతోషకరమని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు ఇక్కడే ఎరువులు కొన్నప్పుడు రూ.200 బీమాకు కడితే ఆ సంవత్సరానికి రైతు చనిపోతే ఆ రైతు కుటుంబానికి రూ.3 లక్షల బీమా వర్తిస్తుందని తెలిపారు. గ్రోమోర్ జడ్‌ఎం ఆదినారాయణ రెడ్డి, శ్రీనివాసులు, మేనేజర్ జయప్రకాశ్, గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఎం.సిసిందర్ రెడ్డి, ఎంపిటిసి నామాల శ్రీనివాసులు, మాజీ సర్పంచి రాజన్న, సత్య రాజు, వైసిపి నాయుకులు నాగన్న, ఏసేపు, సంఘం పెద్దలు, ఉప్పర సంఘం అధ్యక్షులు గడ్డం నాగరాజు, దుమ్ము హనుమంతు, చాకలి బడేసాబ్, రైతులు పాల్గొన్నారు.



దుకాణాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి అరుణ్ కుమార్

'4న వారపు సంత నిర్వహించరాదు'

ప్రజాశక్తి - కోసిగి

ఓట్ల లెక్కింపు సందర్భంగా జూన్ 4న కోసిగిలో 144 సెక్షన్ అమలులో ఉందని, అందులో భాగంగానే వారపు సంత, మాంసం దుకాణాలు, హోటళ్లు నిర్వహించరాదని పంచాయతీ కార్యదర్శి తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడారు. మంత్రాలయం ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జూన్ 4న 144 చట్టం అమలులో ఉంటుందని తెలిపారు. వారపు సంత, మద్యం, మాంసం దుకాణాలను నిర్వహించరాదని చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాలను ధిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోసిగిలోని దుకాణదారులు, ప్రజలందరూ సహకరించాలని కోరారు.

సామాజిక సేవలో పాలుపంచుకోవాలి

- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో పాలు పంచుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు. గురువారం ఆదోనిలో శ్రీమహాయోగి లక్ష్మమ్మవ్వ 92వ జాతర సందర్భంగా ఎన్‌డిఎ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పార్థసారథితో కలిసి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశామని తెలిపారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, భరత్ కుమార్, రాఘవరెడ్డి, వీరేష్, చిరంజీవి, మండిగిరి బాబురావు, నాగేంద్ర, భాస్కర్ పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న గుడిసె ఆది కృష్ణమ్మ

అండగా ఉంటాం

- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటామని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. గురువారం ఆదోని మధు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న టిడిపి ఆర్‌ఎంపి డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రాజానంద్ తండ్రి డాక్టర్ శ్రీనివాసులును పరామర్శించారు. ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మధు హాస్పిటల్ డాక్టర్స్ దగ్గర మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. డాక్టర్ శ్రీనివాసులుకు, వారి కుటుంబానికి ధైర్యంగా ఉండాలని కోరారు. సమయానికి మందులు వేసుకుని ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోమని చెప్పారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, టిడిపి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కొట్రేష్ గౌడ్, సిద్ధు, సురేంద్ర, రాజబాబు, చంద్ర, చిరుతపల్లి శివప్ప గౌడ్, ఉరుకుంద ఆటో నరసింహులు పాల్గొన్నారు.

పరామర్శించిన దాట్ల కృష్ణంరాజు : వైసిపి మండల నాయకులు, సహకార సంఘం అధ్యక్షులు దాట్ల కృష్ణంరాజు శ్రీనివాసులను పరామర్శించారు. మధు హాస్పిటల్‌కు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రాఘవేంద్ర రెడ్డి, గణపతిరాజు ఉన్నారు.



పరామర్శిస్తున్న తిక్కారెడ్డి

అటెండెన్స్ ఒక చోట.. విధులు మరో చోట

- పిడిఎస్‌యు, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ఓ ప్రభుత్వ ఉద్యోగి విధులు ఒక చోట నిర్వహిస్తున్నారని, అటెండెన్స్ మరోచోట వేస్తున్నారని పిడిఎస్‌యు, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు విమర్శించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ మాట్లాడారు. మండలంలోని కల్లుదేవకుంట గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్రైవర్‌గా పని చేస్తున్న మహబూబ్ బాషా విధులకు డుమ్మా కొడుతున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహబూబ్ బాషా విధులకు హాజరయినట్లు అటెండెన్స్ ఉంటుందని, కానీ ఆయన సేవలు మాత్రం ఓ ప్రయివేట్ నర్సింగ్ హోమ్‌కు అందుతాయని తెలిపారు. ఆయనకు సహకారం అందించే డాక్టర్ గోవిందమ్మ కూడా ఏమీ అనకపోవడంతో ఆయన ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందని తెలిపారు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.783/2023

కుమ్మరిసోమన్న. ...వాది

-Vs-

యస్.సుధాకర్‌రెడ్డి. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

యస్.సుధాకర్‌రెడ్డి తండ్రి యస్.వి.క్రిష్ణరెడ్డి,
ఇంటి.నెం.3/129, పెద్దపాడు గ్రామం,
కల్లూరు మండలం, కర్నూలు జిల్లా-518003.

పై నంబరు దావాలో వాది తనకు రావలసిన ప్రామిసరీనోటు బాపత్తు దావా మొత్తము రూ.3,00,000/-లు మరియు 24% ప్రకారం వడ్డీ, కోర్టు ఖర్చులు ప్రతివాది నుండి రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 19-7-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానింప బడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది. 19-7-2024

యం. షఫివుల్లా అన్సారి,
వాదిపరం అడ్వకేటు, కర్నూలు.